శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించండి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న కార్యదర్శులు విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించి క్షేత్ర స్థాయి వరకు ప్రజలకు సంక్షేమం అందేలా బాధ్యత వహించాలని కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 49, 50 డివిజనులలో పాత మున్సిపల్ కార్యాలయం, సంతపేట సచివాలయాలను కమిషనర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల అమలు రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీలించి సచివాలయం పరిధిలోని గృహాలు, కమర్షియల్ భవనాలన్నింటికీ చెత్త సేకరణ బిన్స్ పంపిణీ చేశారా అని విచారించారు. కమర్షియల్ ఆస్తి పన్నులతో పాటు ఇంటింటి చెత్త సేకరణకు యూజర్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సచివాలయం కార్యదర్శులను ఆదేశించారు. కార్యదర్శులంతా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్‌ను ప్రతి రోజూ తప్పక ధరించాలని కమిషనర్ సూచించారు.

## పరీక్షలకు ఉచిత శిక్షణ

**నెల్లూరు టౌన్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ఎపిపిఎస్‌సి, ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ - ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్ 3, గ్రూప్ 4 రెవెన్యూ డిపార్ట్‌మెంట్ (జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్) రిక్రూట్‌మెంట్ ప్రిలిమ్స్‌కి అర్హులైన విద్యార్థులకు మెయిన్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఎపి బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ వై. వెంకటయ్య తెలిపారు. బిసి, ఎస్సీ, ఎస్టీ చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించడం జరిగిందన్నారు. దీనిని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రజల వద్దకే వైద్యం

**నెల్లూరు అక్టోబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్టుతో ప్రజల వద్దకే డాక్టర్ వెళ్ళి వారికి వైద్య సేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎం.పెంచలయ్య ఆదేశించారు. గురువారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో డీఎంహెచ్‌ఓ ఆధ్వర్యంలో ఫ్యామిలీ కాన్సెప్టులో భాగంగా ఎంఎల్‌హెచ్‌పి (సీహెచ్‌ఓ) సమీక్షా సమావేశం నిర్వహించి, అందరికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ గ్రామ, సచివాలయాల్లోని ప్రజలందరికి ప్రైవేటు ట్రీట్మెంట్ సీహెచ్‌ఓ, ఏఎన్ఎం, ఆశాలు వైద్య సేవలు అందిస్తారన్నారు. ప్రతి గ్రామ సచివాలయంలో మెడికల్ అధికారి, సిహెచ్‌ఓ, ఏఎన్ఎం, ఆశాల పేర్లు, మొబైల్ నంబర్లు ఆయా కేంద్రాల్లోని బోర్డులపై నమోదు చేయాలని తెలిపారు. హెల్త్ క్లినిక్‌లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు హెల్త్ స్టాఫ్ అందుబాటులో ఉంటారని తెలియచేశారు. ఈ శిక్షణా శిబిరంలో డాక్టర్స్ దయాకర్, బ్రిజిత, ప్రియంవద, డెమో శ్రీనివాసరావు, 104 జిల్లా కోఆర్డినేటర్ పవన్‌లు పాల్గొన్నారు.

## 18న మాజీ సైనికులతో ముఖాముఖి

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 13 ప్రభాతవార్త** జిల్లాలోని మాజీ సైనికులు, వారి కుటుంబసభ్యులతో మద్రాస్ బృందం ఈనెల 18న ముఖాముఖీ జరుపుతుందని జిల్లా సైనిక సంక్షేమశాఖాధికారి రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ సైనికులు, యుద్ధ వితంతువులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రమేష్ ఆ వినతిపత్రంలో సూచించారు.

## వాలంటీర్ల పోస్టుల భర్తీకి చర్యలు

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 13 ప్రభాతవార్త** జిల్లాలో ఖాళీగా వున్న 108 గ్రామ వాలంటీర్ల పోస్టులను భర్తీ చేసేందుకు ఈనెల 14న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు జిల్లా పంచాయితీ అధికారి ఎం.ధనలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా మండలాల ఎంపీడీఓలు శుక్రవారం ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేస్తారన్న డిపిఓ అభ్యర్దుల నుండి ఈనెల 14, 15 తేదీలలో దరఖాస్తులు స్వీకరించడం..17న దరఖాస్తులను పరిశీలించడం. అదే రోజు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్దులకు ఈనెల 18న నియామకపుపత్రాలు అందజేస్తామన్న ధనలక్ష్మి 01.01.2022 నాటికి 18 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలలోపు వయస్సున్న పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు గ్రామ వాలంటీర్ పోస్టులకు ధరఖాస్తు చేసుకొనేందుకు అర్హులన్నారు.

## భూసమస్యలపై రెవెన్యూ సిబ్బందితో సమావేశం



**మర్రిపాడు, అక్టోబర్13, ప్రభాతవార్త:** స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలపై గురువారం ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో చుక్కల భూమి సమస్య అధికంగా ఉందని , ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరగకుండా రోజుకు ఒక గ్రామానికి వెళ్ళి భూముల రైతులతో మాట్లాడి వారి దగ్గర ఉన్న ఆధారాలను సేకరించి పెండింగ్‌లో ఉన్న చుక్కల భూముల పైళ్ళ సమస్యను 20రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీదారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 22ఎ కింద ఉన్న భూముల జాబితా జిల్లా కలెక్టర్ కారా ్యలయంలో ఏదశలో ఉందో చూడాలన్నారు. పిఎంఎవైకింద మండలంలో కొంతమందికి ఇంటి నివేశన సర్టిఫజకేట్లు మంజూరు చేయాల్సి ఉండగా ఎక్కువమంది బయటి ప్రాంతాల్లో ఉన్నారని గ్రామాల్లో వారికి రేషన్‌కార్డులు ఉన్నాయా లేదా ఉంటే ఎక్కడికి వెళ్ళారు , లేకుంటే విచారించి 5మంది దగ్గర సంతకాలు పెట్టించి గ్రామంలో లేనట్లు నివేదికలు ఇవ్వాలన్నారు. ఇళ్ళు మంజూరుకు దరఖాస్తు చేసుకొని ఇప్పుడు ఎందుకు వద్దు అంటున్నారో అడగాలని, ఒకవేళ వారు ఇళ్ళు నిర్మాణం చేపడతామంటే సరే , మాకు వద్దంటే వారి నుండి సమాచారం రికార్డు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ హేమంత్‌కుమార్, డిప్యూటీ తహసలిద్దర్ ఆనంద్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సురేంద్ర, మండలంలోని రెవెన్యూ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కుంభాబిషేకానికి ముహూర్తం ఖరారు



**బుచ్చి అక్టోబర్ 13 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో కుంభాబిషేకానికి ముహుర్తం ఖరారు అయింది. దాతల సహకారంతో కుంభాభిషేకం నిర్వహించేందుకు శ్రీశ్రీశ్రీ కంచికామకోటి పీఠాదిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతీ స్వాముల వారిని జొన్నవాడ దేవస్ధానం చైర్మెన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు ఆలయ మర్యాదలతో పిఠాపురం నందు కలిసి ముహుర్తం నిర్ణయించడం జరిగింది. ముహుర్తం తేది త్వరలోనే ప్రకటించినున్నట్లు చైర్మన్ తెలిపారు.

## 20లోపు జగనన్న వసతి,విద్యాదీవెనకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**నెల్లూరుటౌన్,అక్టోబరు 13 ప్రభాతవార్త** జగనన్న వసతి,విద్యా దీవెనకు సంబంధించి 2022-13 విద్యా సంవత్సరానికి రెన్యూవల్ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు అక్టోబరు 20వ తేది వరకు గడువు ఉందని,జిల్లాలోని అన్ని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులు అందించిన సమాచారాన్ని జ్ఞానభూమి కళాశాల లాగిన్‌లో అప్‌డేట్ చేయాలని జాల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి,సాధికారిత అధికారి వై.వెంకటయ్య గురువారం ఒక ప్రకటలో తెలిపారు.అలాగే ప్రెష్ విద్యార్థులు రిజిస్ట్రేషన్‌కు కళాశాల లాగిన్ సర్వీస్ ఇచ్చామని,అక్టోబరు 30వ తేదిలోగా కళాశాల లాగిన్‌లో రిజిస్ట్రేషన్ చేయాలని పేర్కొన్నారు.

# వివాదాస్పదంగా మారిన టిఫిన్ దుకాణం తొలగింపు

- నగరంలోని వేణుగోపాలస్వామి ఆలయ భూమిలోని అక్రమ దుకాణం తొలగింపు, - ఆలయచైర్మన్, సిబ్బందిపై పోలీసులకు ఫిర్యాదు
- విచారణకు ఆలయచైర్మన్‌ను స్టేషన్‌కు పిలవడంపై ఎమ్మెల్యే ఆనం ఫైర్
- హుటాహుటిన నెల్లూరు 4 పట్టణ పోలీసుస్టేషన్‌కు ఎమ్మెల్యే ఆనం, విజయకుమార్‌రెడ్డి
- స్టేషన్‌కు చేరుకుని ఆనంకు సర్దిచెప్పిన ఏఎస్పీ, ఎస్పీ విజయారావు

**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** నెల్లూరు నగరం మినీ బైపాస్ డంరో షోరూమ్ పక్కన వేణుగోపాలస్వామి దేవస్థానానికి సంబంధించిన స్థలంలో ఓ గిరిజన కుటుంబం గుడిసెతో, చిన్నపాటి పట్టలు కట్టుకొని గత నాలుగేళ్లుగా దోసె, పాయ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వేణుగోపాలస్వామి దేవస్థాన సిబ్బంది వెళ్లినప్పుడు దేవాలయానికి కూడా విరాళాలు ఇస్తున్నట్లు సమాచారం. ఏమైందో ఏమో గాని వేణుగోపాలస్వామి దేవస్థానం అధికారులు, సిబ్బంది రాత్రి దోసెలు పోసుకుంటున్న ప్రాంతంలో ఆ మహిళ చిన్నపాటి గుడిసె పైన పట్టా కట్టిన నిర్మాణాన్ని కూలదోయడంతో గురువారం తారాస్థాయికి చేరిన వివాదం నాలుగవ పట్టణ పోలీసుస్టేషన్‌కు చేరింది. దీంతో బాధిత మహిళ తనకు అన్యాయం జరిగిందని దేవస్థాన సిబ్బంది, చైర్మన్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. అప్పటి నుంచి ఈ వివాదం రాజకీయ మలుపు తిప్పుకుందది. నాలుగవ పట్టణ సీఐ గిరిజన మహిళ



ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించి దేవస్థానం చైర్మన్, సిబ్బంది, రాజును విచారణ కోసం పిలిచారు. దీంతో వెంకటగిరి ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆనం రామనారాయణంరెడ్డి సాయంత్రమే నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌కు వచ్చి వేణుగోపాలస్వామి దేవస్థానం చైర్మన్ మజ్జిగ చంద్రమౌళిరెడ్డి, సిబ్బంది రాజును పిలిపించడంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అది ముమ్మాటికి దేవస్థానం స్థలమని ఆక్రమణలు తొలగిస్తే ఏమైనా నేరమా, దీనికే విచారణకు ఎలా పిలిపిస్తారు అంటూ పోలీసులను ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆలయ భూములను కాపాడాలని చూస్తే తిరిగి అక్రమ కేసులు పెడతారని ఆరోపించారు. ఆ కేసులకు పోలీసులు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. కేసులు నమోదు చేసేలా కొందరు నెల్లూరు నగరంలోని పెద్దలు పోలీసులపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. ఆలయ చైర్మన్ చంద్రమౌళిరెడ్డి, ఆలయ ఉద్యోగి రాజుని అక్రమంగా స్టేషన్‌కు పిలిపించారని నేను స్వయంగా డిఐజికి, ఎస్పీకి తెలియజేస్తే వారు నాకు కాల్ చేసి పంపించారని చెప్పారన్నారు. అక్కడే ఉన్న నాలుగో పట్టణ పోలీసుస్టేషన్ సిబ్బంది చైర్మన్‌ను, సిబ్బందిని పంపలేదు. రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులకు కూడా అబద్దాలు చెప్పారన్నారని పేర్కొన్నారు. ఎట్టకేలకు పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో వారిని స్టేషన్ నుంచి విడిపించుకుని తీసుకెళ్లారు.

# విచారణ పేరుతో కాలయాపన

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 13 ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన పౌరసరఫరాలసంస్థలో భారీస్థాయిలో జరిగిన నిధుల గోల్‌మాల్‌కు సంబంధించి విచారణ పేరుతో కాలయాపన జరుగుతుండడం విమర్శలకు తావిస్తోంది. నిధుల దుర్వినియోగానికి సంబందించి బాధ్యులుగా ఐదుగురు అధికారులను సస్పెండ్ చేయడంతోపాటు జరిగిన భాగోతంలో ప్రధానపాత్ర పోషించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి..స్టేజ్-2 కాంట్రాక్టర్‌ను ఆయా విధుల నుండి తప్పించిన అధికారులు నిధుల రికవరీకి..బాధ్యులపై క్రిమినల్ కేసుల నమోదుకు సంబంధించి వేగవంతంగా అడుగులు వేయకపోతుండడం పలు అనుమానాలకు తావిస్తోంది.పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలో 2020-21, 2021-22, 2022-23 (సెప్టెంబర్ వరకు) ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన లెక్కలను ఆడిట్ చేసేందుకు వచ్చిన అధికారులు నిధులు భారీగా పక్కదారి పట్టడాన్ని గుర్తించి రాష్ట్రస్థాయి అధికారులకు..జిల్లా అధికారులకు తెలియజేయడం..అనంతరం ఈ వైనంపై వరుసగా మీడియాలో కథనాలు వస్తున్నా త్వరితగతిన విచారణ పూర్తిచేసి నిజాలు నిగ్గు తేల్చాల్సిన అధికారులు మీనమేషాలు లెక్కపెడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇది నిధులు దిగమింగినవారికి మరింత సమయం ఇవ్వడానికా..? అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. డిఎంతోపాటు అయిదుగురు అధికారులను సస్పెండ్ చేసిన రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ అధికారులు నిధులు పక్కదారిపట్టించిన ఇద్దరు వ్యక్తులను విధుల నుండి తొలగించడంతోపాటు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చినా జిల్లా అధికారులు ఆ దిశగా అడుగులు వేయకపోతుండడం గమనార్హం. ఇన్‌చార్జ్ డిఎంగా బాధ్యతలు స్వీకరించిన పుల్లయ్య నాలుగు రోజుల క్రితమే 5వ నగర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా అక్కడి అధికారులు ఎస్పీని కలవమని చెప్పినట్లు తెలుస్తోంది. జిల్లా పోలీస్ అధికారులు విచారణా అధికారి అయిన జేసీతో రిపోర్టు ఇప్పించాలని కోరగా ఆ ప్రక్రియ ఇంతవరకు జరక్కపోవడం గమనార్హం. ఆడిట్ బృందం ఎవరికి ఆన్‌లైన్ పేమెంట్లు జరిగాయో..ఎవరికి చెక్కులరూపంలో నిదులు వెళ్ళాయో నెలలు..తేదీలతో సహా నివేదిక ఇచ్చినా..వారు పేర్కొన్నట్లుగా నిధులు దిగమింగినవారి విల్లాలు..ఆస్తుల వివరాలు ఫోటోలు..వీడియోల రూపంలో ప్రచురిస్తున్నా వాటిని అటాచ్ చేయడంగానీ, ఆస్తులను స్వాధీనం చేసుకోవడంగానీ, వారి బ్యాంక్ లావాదేవీలు స్దంభింపజేయడంగానీ ఇంతవరకు చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది.

**అధికారుల సంతకాలు ఫోర్జరీ- బ్యాంక్ సిబ్బంది పాత్ర..**

కాగా చెక్కులరూపంలో జరిగిన నిధుల దుర్వినియోగాన్ని పరిశీలిస్తే అధికారుల సంతకాలు కూడా ఫోర్జరీ జరిగినట్లు తెలుస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల సంతకాలు ఓచర్లలో ఓ విధంగా..చెక్కులపై ఓ విధంగా వున్నా బ్యాంక్ సిబ్బంది ఎందుకు గమనించలేదన్న అనుమానాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో జరిగిన భారీస్కామ్‌లు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి-స్టేజ్-2 కాంట్రాక్టర్‌కు బ్యాంక్ ఉద్యోగి సహకరించారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిధుల చెల్లింపులు జరిగిన రెండు బ్యాంక్‌లకు సంబంధించి ఓ మహిళా ఉద్యోగి, ఓ పురుష ఉద్యోగి వీరిద్దరికి పూర్తిగా సహకారం అందించినట్లు తెలుస్తోంది. ఆయా బ్యాంక్‌లలో ఎంతపెద్ద క్యూ వున్నా వీరిద్దరి నుండి చెక్కులు వస్తే చకచకా చెల్లింపులు జరిపినట్లు తెలుస్తోంది. సంతకంలో చిన్న తేడా వస్తేనే ఒప్పుకోని బ్యాంక్ సిబ్బంది ఓచర్లు-చెక్కులలో సంతకాలు వేర్వేరుగా వున్నా భారీస్థాయిలో నిధుల చెల్లింపు చేయడం అనుమానాలకు తావిస్తోంది. జిల్లాయంత్రాంగం..విచారణాధికారులు ఆయా అంశాలపై దృష్టి సారించడంతోపాటు వేగవంతంగా విచారణ పూర్తిచేసి స్కామ్‌కు పాల్పడ్డ వారిపై చట్టపరంగా చర్యలు జరిగేలా చూడడంతోపాటు నిధులను వెనక్కి తెప్పించే ప్రక్రియ చేపట్టాల్సి వుంది.

# ఆత్మకూరులో భారీ మెజార్టీ అందించాలి

**ఆత్మకూరు, అక్టోబర్13, ప్రభాతవార్త:** రాబోయే శాసనమండలి ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సిపి కి భారీ మెజార్టీ సాధించేలా అందరం సమిష్టిగా కృషి చేయాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని శ్రీధర్‌గార్డెన్స్‌లో నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిపేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 15వేల పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, నవంబర్ 7వ తేదీలోపు నాయకులు, కార్యకర్తల పరిధిలో గల పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి ఒక్కరూ ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకొని కార్యాచరణ చేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిఅన్ని ఆలోచించి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని ఏకగ్రీవగా అభ్యర్థిగా ఎంపిక చేశారన్నారు. ముఖ్యమంత్రి విద్యాభివృద్ధికి



చేస్తున్న అమ్మఒడి, ఫీజ్ రీయంబర్స్‌మెంట్ తదితర పథకాల విద్యావంతులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి ని ఓటు రూపంలో దీవించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి రానున్న రోజుల్లో 99శాతం విద్యార్థులు పాఠశాలలకు వెళ్ళేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యేలేకుండా అందరికి ఉద్యోగాలు కల్పించేలా తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి భారీ మెజార్టీని అందచేసేలా నాయకులు కృషి చేయాలన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని, ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని ఘనంగా శాలువాలతో సత్కరించి పూలమాలలతో సన్మానించారు. అనంతరం మండలాల వారీగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి పరిచయం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రావెల్ అనుమతులిస్తే గ్రామానికి ప్రమాదం

**వెంకటాచలం అక్టోబర్ 13 ప్రభాతవార్త:** పూర్వికులు నుంచి మాగ్రామానికి కోండ ఉండేదని, కోండ మీదకి గ్రామంలో పాడి పశువులు,కోండ మీదకు వెళ్లీ పశువులను మెపుకోని జీవనం సాగిస్తున్నామని అలాంటి భూమిని గ్రావెల్‌కు అనుమతి ఇస్తే గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందిని ప్రజాభి ప్రాయ సేకరణలో గ్రామస్తులు తమ అబీప్రాయం వెల్లడించారు.మండలంలోని కందలపాడు గ్రామంలో సర్వే నెం 57 లో ఓపెన్ కాస్ట్ పద్దతిలో 12.226 హెక్టార్లలో పృద్వీ మినరల్ కార్పోరేషన్ పేరుతో గ్రావెల్ మైనింగ్‌కు దరాఖస్తు చేసుకున్నారు.గ్రావెల్ మైనింగ్ కోరకు కందలపాడు గ్రామంలో నెల్లూరు ఆర్డీవో మాలోల, కాలుష్య నియంత్రణ మండల ఆద్వర్యంలో గురువారం కందలపాడు గ్రామంలో ప్రజాప్రాయ సేకరణ నిర్వహించి గ్రామస్తులు అబీప్రాయాలు,ఎన్‌జీవో అబీప్రాయాలు వ్రాత పూర్వకంగా రికార్డు చేశారు.57 సర్వే నెంబర్‌లో



1990లో 40 మందికి లీజు పట్టాలు మంజూరు చేసిందని,1987,కోంత లీజు పట్టాలు పంపిణి చేశారన్నారు.అప్పటి నుంచి అభూమిలో రైతులు సాగుచేసుకోని పంటలు పండించుకుంటు న్నామన్నారు.కోండ వలన వర్షకాలం వర్షపు నీరు.చెరువులోకి చేరుతుందని అలాంటి కోండను మైనింగ్ చేస్తే నీరు గుంటలకు చేరి చేరువుకు రాద్దని పంటలు పండవురన్నారు.అంతేకాకుండా రైతులు ఆ భూమిలో బోర్లు వేసి కరెంట్‌తో సర్విస్‌లు కట్టి బోర్లు ద్వారా భూమిని సాగు చేసి పంటలు పండిస్తుమన్నారు.ఎట్టి పరిస్దితులల్లో అభూమిలో మైనింగ్ ఇవ్వదని అదికారులకు వ్రాత పూర్వకంగా నివేదికలను అందజేశారు.కోంత మంది ఎన్‌జీవోలు మైనింగ్ వలన ఎలాంటి ప్రమాదం ఉండదని,ప్రభుత్వ నిబంధనలు మేరకు మైనింగ్ చేస్తారని గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా మైనింగ్‌కు చేయాలన్నారు. గ్రామస్తులు తెలిపిన నివేదికను అదికారులకు పంపుతామని ఆర్డీవో మలోల తెలిపారు.

**పురుగులు మందుతో రైతులు అందోళన**

ప్రజాభిప్రాయా సేకరణలో మేము ఎంతో కాలంగా సాగుచేస్తున్న భూములో మైనింగ్‌కు అనుమతలు ఇస్తే పురుగులు మందుతో హత్మహత్య చేసుకుంటామని అదికారులు ముందు పురుగుతు మందు డబ్బలతో నిరసన తెలిపారు.మైనింగ్ వలన చాల ప్రమాదం ఉందిని ఆభూమి మీద ఆదారపడి గ్రామంలోని పాడి పశువులు,వ్యవసాయ,తోట పంటలు ద్వారా జీవనం సాగాస్తునమన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మేళా

**గుడ్లూరు, అక్టోబర్13, ప్రభాతవార్త:** గుడ్లూరు మండలంలోని ఎర్రన విద్యుత్ కార్యాలయం నందు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల మేళా నిర్వహిస్తున్నట్లు కందుకూరు ఎఈ అత్తంటి వీరాంజనేయులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి చేతుల మీదుగా గుడ్లూరు మండలంలోని వ్యవసాయ వినియోగదారులకు ఉచిత విదు య్యత్ పథకం నందు మంజూరైన ట్రాన్స్ ఫార్మర్ల మేళా నిర్వహించ బడుతుందని ఆయన తెలియజేశారు. కావున మండలంలోని ట్రాన్స్ ఫార్మర్లు మంజూరైన రైతులందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందింగా ఆయన తెలియజేశారు.

## టిడిపి కార్యకర్త మృతికి ఇంటూరి సంతాపం

**కందుకూరు, అక్టోబర్13, ప్రభాతవార్త:** కందుకూరు మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ సత్తార్ బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కందుకూరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ఆయన భౌతిక ఖాయానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎవడవ వెంకట నరసింహం, కూనం సుబ్బారెడ్డి, షేక్ నాగూర్, మాబాషా తదితరులు పాల్గొన్నారు.

## విమానాశ్రయం సోలార్ ప్లాంట్‌ల ఏర్పాటుపై సమీక్ష

**కందుకూరు, అక్టోబర్13, ప్రభాతవార్త:** ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గంలోని గుడ్లూరు మండలంలో ఏర్పాటు చేయనున్న విమానాశ్రయం సోలార్ ప్లాంట్ మరియు తీరప్రాంతాల్లోని పరిశ్రమల అభివృద్ధి కొరకు కందుకూరు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్. కరికాల వల్వన్‌సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని గుడ్లూరు మండలంలో గల రామాయపట్నం పోర్టు పనులు జరుగుతున్నందున ఆ ప్రాంతంలోని ఏర్పాటు కానున్న విమానాశ్రయం, సోలార్ ప్లాంట్లు, తీరప్రాంత పరిశ్రమల అభివృద్ధికి కేంద్రంగా తయారవుతున్నందున అధికారులు ఎప్పటికప్పుడు అక్కడి భూముల విలువలను ఇతర సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కందుకూరు శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## విమానాశ్రయం సోలార్ ప్లాంట్‌ల ఏర్పాటుపై సమీక్ష



**కందుకూరు, అక్టోబర్13, ప్రభాతవార్త:** ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గంలోని గుడ్లూరు మండలంలో ఏర్పాటు చేయనున్న విమానాశ్రయం సోలార్ ప్లాంట్ మరియు తీరప్రాంతాల్లోని పరిశ్రమల అభివృద్ధి కొరకు కందుకూరు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్. కరికాల వల్వన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని గుడ్లూరు మండలంలో గల రామాయపట్నం పోర్టు పనులు జరుగుతున్నందున ఆ ప్రాంతంలోని ఏర్పాటు కానున్న విమానాశ్రయం, సోలార్ ప్లాంట్లు, తీరప్రాంత పరిశ్రమల అభివృద్ధికి కేంద్రంగా తయారవుతున్నందున అధికారులు ఎప్పటికప్పుడుఅక్కడి భూముల విలువలను ఇతర సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కందుకూరు శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయి తెలుగు యువత సమావేశం




**కందుకూరు, అక్టోబర్13, ప్రభాతవార్త:** రానున్న తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి కందుకూరు నియోజకవర్గంలోని తెలుగు యువత ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి మాజీశాసనసభ్యులు దివి శివరాం కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావులు మాటా్లడుతూ రానున్న ఎమ్మెల్సీ సాధారణ ఎన్నికల నందు తెలుగు యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొని పట్టభద్రుల ఓట్లు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలని అదే విధంగా ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ చదివిన ప్రతి ఒక్కరికీ ఓటు నమోదైయ్యేలా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన కంచర్ల శ్రీకాంత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతిఒక్క తెలుగుదేశం కార్యకర్తలు, తెలుగు యువత ఉత్సాహంగా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు కాకర్ల తిరుమలనాయుడు, నెల్లూరు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు షేక్. అమ్రుల్లా, పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గోచిపాతల మోషే తదితరులు పాల్గొన్నారు.

## ఔదార్యం చాటుకున్న ఒంగోలు సాయి వీణ ఆసుపత్రి

**ఉలవపాడు, అక్టోబరు 13, ప్రభాతవార్త :** గర్భవతులు, నవజాత శిశువులకు ఉలవపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొన్నేళ్లుగా ఇస్తున్న బహుమతులు గురించి మీడియా ద్వారా తెలుసుకున్న ఒంగోలు సాయి వీణ తల్లి పిల్లల వైద్య శాల నుండి డాక్టర్ సునీల్ కుమార్‌రెడ్డి వారి ప్రతినిధి ద్వారా మా ఆసుపత్రికి పాతిక చీరలు, పది బేబి బెడ్స్, 40 జుబ్బాలు పంపించారని ఇంఛార్జి వైద్యాధికారి ఎంవీ సతీష్‌బాబు తెలిపారు. మా ఆసుపత్రిలో కాన్పు అయిన తల్లులు మా ఆసుపత్రిలో జన్మించిన బిడ్డల కోసం వీటిని ఉపయోగిస్తామని, రూ.10వేల విలువ చేసే బహుమతులు మాకు అందించిన సాయి వీణ ఆసుపత్రి వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించండి




**మనుబోలు, అక్టోబరు 13 ప్రభాతవార్త:** స్టేట్ బ్యాం క్‌లో తీసుకున్న రుణాల ను ఖాతాదారులు, రైతు లు సకాలంలో చెల్లించి పరప తిని పెంచు కోవాలని భారతీ య స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ రాజేష్‌బాబు సూచించా రు. మండలం లోని పిడువూరు గ్రామంలో గురువారం సాయంత్రం ఖాతాదారులతో రాత్రి శిబిరం ఏర్పాటు చేశారు. భారతీయ స్టేట్ బ్యాంక్ రాత్రి శిబిరానికి విచ్చేసిన ముఖ్యఅతిథి రాజేష్‌బాబు మాట్లాడుతూ బ్యాంకులో లావాదేవీలు జరిపే ఖాతాదారులు సకాలంలో చెల్లించి రాయితీలు పొందాలన్నారు. ఖాతాదారుల ట్రాక్ బాగుంటే వెంటనే రుణాలు పొందవచ్చునన్నారు. అలాగే తీసుకున్న రుణానికి ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాలని రాజేష్‌బాబు సూచించారు. ఇలా చెల్లిస్తే వడీ రాయితీ వుంటుందని చెప్పారు. అలాగే రైతులకు పంటల బీమా, ప్రమాద బీమా బ్యాంకు అందజేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా అనేక మంది ఖాతాదారులు సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మనుబోలు శాఖ బ్రాంచి మేనేజర్ ప్రియదర్శిని ప్రశాంతి, సర్పంచ్ కోట్లపాటి చెంచుమున్నెయ్య, వైసిపి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డిలు మాట్లాడారు. ఈ సమావేశంలో లక్ష్మీనరసాపురం సర్పంచ్ కె. సునీల్‌కుమార్, ఎపియం వనజాక్షి, వైసిపి నాయకులు ముంగర రవీంద్రరెడ్డి, మన్నెమాల శ్రీనివాసులరెడ్డి, ఉప్పలపాటి రమేష్, టిడిపి నాయకులు చదలవాడ కృష్ణమనాయుడు, సిహెచ్‌జె సభ్యులు సునీత, బ్యాంకు సిబ్బంది ప్రేమ్‌కుమార్, జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో మృగాళ్ళకు గుణపాఠం చెప్పాలి

**కావలి, అక్టోబరు 13 ప్రభాతవార్త:** రోజురోజుకు సభ్యసమాజంలో అమాయక మహిళలపై క్రూరమృగాళ్లు చెలరేగిపోయి ఆటవిక పైశాచిక దాడులు చేస్తున్నారని కావలి పట్టణం సామాజిక కార్యకర్త, న్యాయవాది ఐ. సాయిప్రసాద్, పద్మావతిలు తెలిపారు. వెంటనే ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి సమాజంలో ఆటవిక దాడులకు పాల్పడుతున్న మృగాళ్ళకు తగిన గుణపాఠం చెప్పడం ద్వారా సమాజం మేలుకుంటుందని తెలిపారు. ఈ క్రూరమృగాళ్ళపై కేసులు నమోదైనప్పటి నుంచి త్వరితగతిన దర్యాప్తు చేపట్టాలన్నారు. న్యాయస్థానాలు శిక్షలు అమలు చేస్తాయన్నారు.

## యూనియన్ బ్యాంక్ ముందు ఆందోళన




**వింజమూరు, అక్టోబర్13, ప్రభాతవార్త:** వింజమూరు యూనియన్ బ్యాంక్ ఎదుట బిజెపి, విజెవైఎం నాయకులు ఆందోళనకు దిగారు. ప్రధానమంత్రి నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు వారి జీవన భృతికి ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ పట్ల స్థానిక యూనియన్ బ్యాంక్ మేనేజర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆందోళన చేశారు. రుణాలు మంజూరు చేయాలని, అవసరమైన ధృవపత్రాలు సమర్పించినా బ్యాంక్ మేనేజర్ అవమానపరిచేలా మాట్లాడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు సామరస్యంగా బ్యాంక్ మేనేజర్‌ను వివరణ కోరినా నేతల పట్ల కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సబబు కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎలాంటి తనఖాలు లేకుండానే రుణాలు మంజూరు చేయాలని బ్యాంకులకు ఆదేశాలున్నాయని నేతలు పేర్కొన్నారు. అయితే మేనేజర్ యక్షప్రశ్నలు వేస్తూ బ్యాంకు చుట్టూ తిప్పుకుంటూ నిరంకుశ విధానాలను అవలంభించడం సబబు కాదని హితవు పలికారు. బాధ్యతాయుతమైన హోదాలో ఉండి కూడా సమన్వయం కోల్పోయి వ్యవహరించడం ఎంతవరకు సబబమని ప్రశ్నించారు. మేనేజర్ ప్రధానమంత్రి పథకాల పట్ల వ్యంగ్యాస్త్రాలు చేయడం హేతుబద్ధం కాదని మండిపడ్డారు. ఇప్పటికైనా బ్యాంక్‌మేనేజర్ దరఖాస్తుదారుల పట్ల ఉదాసీనంగా ఉండాలన్నారు. మానసిక ఆవేదనకు గురిచేస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పులిచర్ల వెంకటనారాయణరెడ్డి, నాయకులు కదిరి వెంకటరంగారావ్, మేకపాటి మాల్యాద్రినాయుడు, చుండి హరిగోపాల్‌రెడ్డి, బి. శ్రీనివాసులు , మనం హరీష్, కల్లూరు చంద్రమౌళి, మీనాక్షమ్మ, పుట్టుబోయిన మాధవ్, ఆవుల రోశయ్య, మారెళ్ళ వెంకటశేషాద్రి, కొమ్మి శ్రీనివాసులునాయుడు, శ్రీరాం శ్రీనివాసులు, మెంటా రమేష్, ప్రభాకర్, బ్రహ్మయ్య, పిడుగు లోకేష్, రాయల్ వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థుల విజయానికి సంసిద్ధులు కావాలి



**వింజమూరు, అక్టోబర్13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సంసిద్ధం కావాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం వింజమూరులోని విఆర్ ఫంక్షన్ ప్లాజాలో నియోజకవర్గ స్థాయి బిజెపి నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుండ్లపల్లి భరత్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేస్తూ పట్టభద్రుల , ఉపాధ్యాయుల ఎమె ్మల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరచిన అభ్యర్థిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పులిచర్ల వెంకటనారాయణరెడ్డి, నాయకులు కదిరి వెంకటరంగారావ్, మేకపాటి మాల్యాద్రినాయుడు, చుండి హరిగోపాల్‌రెడ్డి, బి. శ్రీనివాసులు , మనం హరీష్, కల్లూరు చంద్రమౌళి, మీనాక్షమ్మ, పుట్టుబోయిన మాధవ్, ఆవుల రోశయ్య, మారెళ్ళ వెంకటశేషాద్రి, కొమ్మి శ్రీనివాసులునాయుడు, శ్రీరాం శ్రీనివాసులు, మెంటా రమేష్, ప్రభాకర్, బ్రహ్మయ్య, పిడుగు లోకేష్, రాయల్ వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారుల తీరుపట్ల నందిగుంటవాసుల ఆగ్రహం



**వింజమూరు, అక్టోబర్13, ప్రభాతవార్త:** వింజమూరు మండలం నందిగుంట గ్రామంలో జరుగుతున్న ప్రభుత్వ భూ ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపట్ల గురువారం 50 మంది నందిగుంట గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారుతెలిపిన వివరాలమేరకు నందిగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వేనెంబరు 118 ప్రభుత్వ భూమిలో అధికారపార్టీకి చెందిన నాయకులు ఆక్రమించుకొని సాగుచేసుకుంటే అధికారులకు విన్నవించగా స్పదించిన తహసిల్దార్ ఆక్రమణలపై విఆర్ఒను, సర్వేయర్‌ను ,ఆర్ఐని పరిశీలించమని ఆదేశించడంతో గ్రామానికి వచ్చిన అధికారులు ఆక్రమణలపై నివేదికను కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్‌కు ఇవ్వగా సదరు రిపోర్టు విషయాన్ని అడిగితే నిర్లక్ష్యంగా కనిపించడం లేదని , మీరుకూడా ఆక్రమించుకోమని వ్యంగ్యంగా మాట్లాడాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నేతలు ప్రభుత్వ భూమిలో గ్రావెల్ విక్రయించుకుంటూ గ్రామంలో ప్రశ్నించినవారిపై దౌర్జన్యం చేస్తున్నారన్నారు. గతంలో ఈ భూములపై విధించిన 144సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ అధికారపార్టీ నేతలు, స్థానిక అధికారుల అండదండలతో గ్రామంలో పెట్రేగిపోతున్నారన్నారు. కావున జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలు చేసినవారిపై కఠినచర్యలు తీసుకోవాలని వారు కోరారు. సర్వే నెంబరు 227లో సుమారు 15ఎకరాల మేత పోరంబోకును కూడా ఆక్రమించారని దాంతో గ్రామంలో పశువులు మేతకు వెళ్ళే పరిస్థితి లేదన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు కరమల రవికుమార్, సి. హెచ్. మల్లిఖార్జున, చిలకల కొండయ్య, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## మహ్మదాపురంలో గుట్కాలు పట్టివేత

**పొదలకూరు అక్టోబర్ 13 ప్రభాతవార్త:** పొదలకూరు మండలంలోని మహ్మదాపురం గ్రామంలోని షేక్ ఖాదర్‌భాషా అనే అతని ఇంటి వద్ద2025 గుట్కా ప్యాకిట్లు పట్టుకున్నట్లు రాపూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్‌బ్యూరో స్టేషన్ ఇనస్పెక్టర్ సిహెచ్ శ్రీనివాసులు తెలిపారు. వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి పొదలకూరు పోలీస్‌స్టేషన్ నందు ముద్దాయిని, కేసు ప్రాపర్టిని స్వాధీన పరచినట్లు తెలిపారు. ఈ దాడులలో మహ్మదాపురం మహిళా కానిస్టేబుల్ కె శ్రీలత, రాపూరు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## విపత్తు నివారణ చర్యలపై అవగాహన




**నెల్లూరుటౌన్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** నెల్లూరు నగర పరిధిలోని జనార్ధన్‌రెడ్డి కాలనీలో విపత్తు నివారణ చర్యలపై ఆప్రాంత ప్రజలకు చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఆద్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రపంచ విపత్తు నివారణ దినోత్సవం పురస్కరించుకుని ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు చైతన్యజ్యోతి వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు తెలిపారు. విపత్తు సంభవించినప్పుడు ప్రమాదము నుంచి ఎలా రక్షించుకోవాలని అలాగే ఇతరులను ఏవిధంగా రక్షించాలో నమూనా ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ ఐ. శ్రీనివాసరావు, నెల్లూరుజిల్లా హిజ్రాల సంఘం అధ్యక్షురాలు ఆర్. అలేఖ్య, ఉపాధ్యక్షురాలు ఎస్. సులోచన, చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## మాజీసర్పంచ్‌కు దామచర్ల పరామర్శ



**వలేటివారిపాలెం సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** మండలం లోని పోలినేనిపాలెం మాజీ సర్పంచ్ అనుమోలు వెంకటే శ్వర్లు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. దీంతో ఒంగోలు మాజీ ఎమ్మెల్యే తేదేపా రాష్ట్రఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్ గురువా రం పోలినేనిపాలెం సందర్శి ంచరు. బాధితుడు అనుమో లును పరామ ర్శిం చారు. ధైర్యంగా ఉండాలని బాధితు లుకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహంతోపాటు పలువురు తేదేపా కార్యకర్తలు ఉన్నారు.

## మృతునికి ఇంటూరి శ్రద్ధాంజలి



**వలేటివారిపాలెం సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** మండలంలోని అత్తంటివారిపాలెంనకు చెందిన తెదేపా కార్యకర్త జడ ఆనందరావు బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో కందుకూరు తెదేపా ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ఆయన మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు కంచర్ల ప్రకాశరావు, బద్దిపూడి శిఖామణి, చిడిపోతు శ్రీనివాసులునాయుడు, కంచర్ల మహేంద్ర, పోకూరి మాల్యాద్రి, చిడిపోతు శ్రీను, వలేటి మురళి, కారంశెట్టి రాజశేఖర్, లింగాబత్తిన రవి తదితరులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలి

**వలేటివారిపాలెం సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** రానున్న చట్టసభల అభ్యర్దుల ఎంపికలో బీసీలుకు అవకాశం కల్పించాలని రాజకీయపార్టీల నేతలకు స్థానిక బీసీ సంఘనేత పెయ్యల రమేష్ యాదవ్ కోరారు. తరతరాలుగా బీసీల ఓట్లుతో గద్దెనెక్కుతున్న అగ్రవర్గాల నేతలు బీసీలను పావులుగా ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. రానున్న ఎంఎల్‌సీ ఎన్నికల్లో బీసీల్లో పట్టభద్రులను అభ్యర్దులుకు టిక్కెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. చట్టసభల్లో బీసీల ప్రాతినిధ్యంలో జరుగుతున్న తరతరాలుగా జరుగుతున్న అన్యాయంపై సంబందిత రాజకీయపార్టీలను నిలదీయాలని ఆయన బీసీ ప్రజానీకానికి విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటలో పేర్కొన్నారు.

## ఉపాదిపనులపై పర్యవేక్షణ అవసరం.

**వరికుంటపాడు, 13అక్టోబర్, ప్రభాతవార్త;** మాగ్రామంలో జరుగుతున్న ఉపాదిపనులపై ఉన్నత అధికారుల పర్యవేక్షణ అవసరమని మండలంలోని తూర్పు కొండారెడ్డిపల్లి గ్రామ సర్పంచి ఏనుగు వెంకటేశ్వర్లు రెడ్డి తెలిపారు. గురువారం డి. కొండారెడ్డిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఉపాదిహామీ ప్రణాళికా ప్రక్రియ గ్రామసభను సర్పంచి అధ్యక్షతన నిర్వహించారు. ఈసభలో గతంలో ఎలాంటి అనుమతులు లేకుండానే గ్రామ పంచాయితీ తీర్మానం లేకుండానే పనులు నిర్వహించారని సర్పంచి ఉపాది అధికారులపై మండిపడ్డారు. తమ పథవికి సైతం సిబ్బంది విలువివ్వడంలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అనేక అవినీతి ఆరోణలు ఉన్నాయంటూ ఏపిఓ దృష్టికి తీసుకెళ్లారు. రానున్న రోజుల్లోనైనా గ్రామంలో జరుగుతున్న ఉపాది పనులను తమకు తెలియజేయాలని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శిలు కాజామొహిద్దీన్, ఇతర శిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**వరికుంటపాడు, అక్టోబర్13, ప్రభాతవార్త;** సచివాలయ శిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కందుకూరుడివిజన్ డియల్‌డిఓ పద్మజ తెలిపారు. గురువారం మండలంలోని వేంపాడు గ్రామ సచివాలయాన్ని ఆమె తనిఖీలుచేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సేవలపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అన్ని సంక్షేమ పథకాలు అర్హులకు అందేవిధంగా చూడాలన్నారు. వరికుంటపాడు మండలం జిల్లాలో చివరిస్తానంలో ఉంటుందని కాబట్టి అదికారులు ప్రజలతో కలసి శ్రద్ధతో పనిచేయాలన్నారు. అనంతరం చెత్తనుండి సంపద కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తివ్యక్తపరి చారు. సెత్తసంపదకేంద్రం జిల్లాలో ఆదర్శవంతంగా ఉందంటూ కితాబిచ్చారు. అనంతరం మండల పరిషత్‌కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శిలతోసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డియల్‌పిఓ క్రిష్ణమోహన్, యంపిడిఓ విజయబాస్కర్‌రావు, ఇఓపిఆర్‌డి సురేష్‌బాబు , జూనియర్ సహాయకులు రామక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్విజ్ పోటీలు

**ఉలవపాడు, అక్టోబరు 13, ప్రభాతవార్త :** మాజీ రాష్ట్రపతి కి. శే ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా అక్టోబరు 15న జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మండల స్థాయి సైన్స్ క్విజ్ నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ క్విజ్‌లో ప్రథమ, ద్వితీయ విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు కలవన్నారు. ఈ క్విజ్ కార్యక్రమానికి ప్రతి పాఠశాలల నుండి ఒక టీం/జట్టును ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ప్రతి జట్టుకు ముగ్గురు సభ్యులు చొప్పున ఒక స్కూల్ నుండి ఒక్క జ్టును పాల్గొనేలా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి గౌరవ ప్రధానోపాధ్యాయులు కూడా పాల్గొనా ల్సి ఉంటుందని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేజేశారు.

## నవంబరు 7 లోగా పట్టభద్రుల ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోండి

**బిట్రగుంట, అక్టోబరు 13 ప్రభాతవార్త** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించు కునేందుకు నవంబరు 7 లోగా ఓటరుగా నమోదు కావాలని తహశీల్దార్ లక్ష్మీనారాయణ సూచించారు. ఓటర్లుగా నమోదయ్యే వారు 2019 అక్టోబరు 1 నాటికి డిగ్రీ, ఇంజనీరింగ్, డిగ్రీకి సమానమైన డిప్లమా, ఓపెన్ యూనివర్శిటీ, డిజిటల్స్ ఎడ్యుకేషన్, ఎంబిబిఎస్, అగ్రికల్చర్, ఆయుర్వేదిక్ డిగ్రీ పూర్తి చేసి వుండాలని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించి ఫారం 18ని భర్తీ చేసి తహశీల్దార్ కార్యాలయంలో అందజేయాలని లేదా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.ఈ విషయంలో గ్రామ సచివాలయాల సిబ్బంది, వాలంటీర్ల ద్వారా ఓటు హక్కును నమోదు చేసుకునేందుకు చైతన్యపర్చాలని ఆయన ఆదేశించారు.

## గుణవతికి డాక్టరేట్ ప్రధానం



**కావలి రూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త** కావలి విక్రమ సింహపురి యూనివర్శిటీ పిజి కళాశాలలో జంతు శాస్త్ర విభాగంలో పరిశోధనా విద్యార్థిని వై.గుణవతికి విక్రమ సింహపురి యూనివర్శిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. గుణ వతి జంతుశాస్త్ర విభాగంలో సముద్ర సూక్ష్మజీవుల నుండి కణ విస్తరణ, ఆక్సీ కరణ నిరోధక లక్షణాలు కలిగిన ప్రత్యేక జీవక్రియశీల సమ్మేళనాలను అన్వే షించడం అనే అంశంపై జంతుశాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ పి.గోపీకృష్ణ పర్యవేక్షణలో పరిశోధన చేసింది. పరిశోధన గ్రంధాన్ని సమర్పించడంతో యూనివర్శిటీ గుణ వతికి డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ సందర్భంగా యూనివర్శిటీ అధికారులు, అధ్యాపకులు, సహ పరిశోధన విద్యార్థులు గుణవతిని అభి నందించారు.

## సిఐ శ్రీనివాసరావును సత్కరించిన వెంగళ్‌రెడ్డి



**కావలి, అక్టోబరు 13 ప్రభాతవార్త** కావలి ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావును మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ముఖ్యఅనుచరుడు పంగా వెంగళ్‌రెడ్డి దుశ్శాలువతో సత్కరించి అభి నందించారు. గురువారం సర్కిల్ కార్యాలయానికి వెళ్లి సిఐని సత్కరించారు. ఆయనతో వున్న పాత పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు.

## కార్మిక పోరాటాలలో భాగస్వామ్యం కావాలి



**కావలి, అక్టోబరు 13 ప్రభాతవార్త** కార్మిక పోరాటాలలో హమాలి కార్మికులు పాల్గొని భాగస్వామ్యం కావాలని సిఐటియు నేత పసుపులేటి పెంచలయ్య తెలిపారు. కావలి పట్టణంలో ఎస్‌డబ్ల్యుజి హమాలి కార్మికుల రెండవ మహాసభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం అందరం సంఘటితంగా పోరాడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేటీకరిస్తూ కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్నాయని దుయ్యబట్టారు. ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నాయన్నారు. ప్రజా, కార్మిక పోరాటాల ద్వారానే ఈ ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎర్రంశెట్టి కృష్ణమోహన్, జి.మధుసూదన్‌రావులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ...** హమాలీల నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా పి.సత్యం, ఉపాధ్యక్షులుగా మోర్ల నారాయణ, ప్రధాన కార్యదర్శిగా గుడిపల్లి సుబ్బారావు,కోశాధికారిగా బూసి నాగమహేంద్రతో పాటు మరో ఐదు మంది కమిటీ సభ్యుల్ని ఎంపిక చేశారు.

## యాచకులకు అల్పాహారం సరఫరా



**నెల్లూరు టౌన్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** నెల్లూరు ఎసి సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారి గుడి, సాయి బాబా మందిరం వద్ద ఉన్న నిరుపేద యాచకులకు అల్పాహారం అందించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ, రాష్ట్ర అధ్యక్షులు, ఎసి సుబ్బారెడ్డి వా కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కనకట్ల రఘురాం ముదిరాజ్ తెలిపారు. గురువారం నెల్లూరు నగరంలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ సేవా కార్యక్రమంలో భాగంగా పేదవారికి ఆకలి తీర్చి వారికి అండగా నిలవడం ఎసి సుబ్బారెడ్డి స్టేడియంవాకర్స్ అసోసియేషన్ ప్రధాన ధ్యేయమని, అలాగే ప్రతి నెలా మెడికల్ క్యాంపులు నిర్వహించి వాకర్స్‌కి ఆరోగ్య భద్ర త కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కిలారి తిరుపతి నాయుడు, కోశాధికారి దాసరి అనంత రామారావు, గౌరవ సలహాదారు దద్దోలు రమణయ్యగౌడ్, మాజీ అధ్యక్షులు బాసం శేషగిరిరావు,వేలూరు రంగారావు,ఈసీ మెంబర్స్ తలారి బాలసుధాకర్, భాగవతుల విజయ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్‌బాబుపై దుష్ప్రచారాలు తగదు



**నెల్లూరు టౌన్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ఏఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి జె.కిషోర్‌బాబుపై సిఐటియు నాయకులు సాగిస్తున్న దుష్ప్రచారాలు తగదని ఏఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గణేష్ పండా అన్నారు. ఇటీవల సండే మార్కెట్‌లో జరిగిన పరిణామాలపై గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు స్థానిక నాయకులు ఒక గుంపుగా సండే మార్కెట్‌లో గొడవలు సృష్టించడం ఐక్య వామపక్ష ఉద్యమాలకు నష్టకరమన్నారు. పనిని కట్టుకుని తమ సంస్థ రాష్ట్ర కార్యదర్శి జె.కిషోర్‌బాబుపై స్థానిక సిఐటియు నాయకుడు కత్తి శ్రీనివాసులు, సిఎల్‌సి నాయకులు ఎల్లంకి వెంకటేశ్వర్లు, లాయర్ శివశంకర్ దుష్ప్రచారాలకు, అబద్ధపు రాతలకు పూనుకోవడం తగదని, వీరి చర్యను రాష్ట్ర కమిటీ ఖండిస్తుందన్నారు. 13 ఏళ్లుగా శివశంకర్ సండే మార్కెట్‌లో వివాదాలు సృష్టిస్తు న్నారని, ఈ అరాచకాలను ఖండించాల్సిన వామపక్ష ప్రజా సంఘాల నాయకులు అతనితో గొంతు కలపడం సరైన పద్ధతతి కాదన్నారు. మార్కెట్ ఐక్యతను నిలబెట్టి వ్యాపారుల మధ్యన సమస్యలను పరిష్క రించేందుకు వారు ఏనాడు పూనుకోలేదన్నారు. బంకులను లీజుకివ్వడం, ఒకే ధర పద్ధతిని దెబ్బ తీయడం వంటి నియమ నిబంధనలను ఉల్లంఘించి మార్కెట్ పట్ల వినియోగదారులలో అప నమ్మకాన్ని పెంచుతున్నారన్నారు. వరుసగా వివాదాలను సృష్టిస్తూ సాధిక్ అనే అతను బంకు కొన్నాడని, దాని ప్రారంభోత్సవానికి వచ్చామనే సాకుతో సిఐటియు వారు అనేక మందిని పోగేసుకుని మార్కెట్‌లోకి వచ్చి చిరు వ్యాపారులపై దౌర్జన్యానికి దిగారన్నారు. దీంతో మార్కెట్‌లో ఘర్షణలో చోటు చేసుకున్నాయన్నారు. ఘర్షణలకు వారే కారణమైనప్పటికీ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకుంటున్న కిషోర్‌బాబుపై పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేశారన్నారు. రాజకీయ కక్షతో సిఐటియు వారు ఇచ్చిన తప్పుడు ఫిర్యాదును పోలీసులు గుర్తించి కిషోర్‌బాబుపై కేసుని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు, సిఎల్‌సి స్థానిక నాయకత్వం రాజ్యాంతో గొంతు కలుపుతూ కిషోర్‌బాబును రౌడీషీటర్ అని, నక్సలైట్ అని, అరాచకుడని, దందా చేసుకుని బతుకుతున్నాడని అబద్దాలు, అసత్యాల తోటి రకరకాలుగా ఆరోపణలు చేయడం తగదన్నారు. ఇప్పటికైనా వారి రాష్ట్ర నాయకత్వం జోక్యం చేసుకుని స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఎల్.లక్ష్మీరెడ్డి, సండే మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆర్.సెంథిల్‌కుమార్, మాజీ కార్యదర్శి పి.శరవణన్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో ప్రజల వద్దకే వైద్యం



**నెల్లూరురూరల్, అక్టోబరు13 ప్రభాతవార్త** వైకాపా పాలనలో ప్రజల వద్దకే వైద్యమని వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నగరంలోని 29వడివిజన్ గాంధీనగర్‌లో రూ.1.07కోట్ల అంచనాలతో నిర్మించిన వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మేయర్ పోట్లూరు స్రవంతితో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్య కేంద్రాల ద్వారా 12రకాల వైద్యసేవలు, 14రకాల పరీక్షలు ప్రజలకు అందుతాయన్నారు. 65రకాల మందులతో పాటూ 67రకాల వైద్య పరికరాలు అందుబాటులో ఉంటాయనా న్నరు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుండి అర్హులయిన ప్రతి ఒక్కరికీ సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు. రాష్ర ంలో సంక్షేమ రాజ్యం వైయస్సార్సీపి పాలనలోనే సాధ్యమయిందని వివరించారు. అభివృద్ధి, సంక్షేమం అన్న అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రస్తుతం ముఖ్యమంత్రి పాలన కొనసాగుతోందన్నారు.సంక్షేమం అమలులో దేశానికే ఆదర్శంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహ న్‌రెడ్డి నిలుస్తున్నారన్నారు. కార్పోరేటర్ డాక్టర్ సత్తార్ తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో శ్రీకాంత్‌ను గెలిపించండి



**నెల్లూరు అక్టోబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల.శ్రీకాంత్‌ని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరపు.సుబ్బారావు కోరారు. గురువారం నగరంలోని 46, 47 డివిజన్లలోని చిన్నబజారు, కాకర్లవారి వీదితోపాటు పలు ప్రాంతాల్లో సుబ్బారావు ప్రచారం నిర్వహించి, కరపత్రాలతోపాటు ఫామ్-18 అప్లికేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైసీపీ బానిస బతుకుల నుంచి మనం విముక్తి పొందాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.అందులో భాగంగా రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సే ఎన్నికలే అందుకు పునాది కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ వైసీపీ ప్రభుత్వ పాలనలో మనిషి మనుగడకే ప్రమాదం ఏర్పడిందని ధర్మవరం విమర్శించారు. 15వ డివిజన్ పాత పోస్టాఫీసు బాలాజీనగర్‌లో ప్రాంతాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల.శ్రీకాంత్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫామ్-18 అప్లికేషన్‌ని అందించి, ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతోపాటు రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఇప్పటికే రాష్టంలో ఎంతోమంది పేదలు ఈ ప్రభుత్వ విధి విధానాలతో చదువులకు దూరం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్టం కూడా ఆర్థికంగా అప్పుల్లో కూరుకుపోయిందని విమర్శించారు. ఈ ప్రచారాల్లో ఆ డివిజను అధ్యక్షులు కెపి.చౌదరి, ఉపాధ్యక్షుడు నల్లిశెట్టి.శ్రీనివాసులు, వెనుకుల.సురేష్‌బాబు, నగర ప్రధాన కార్యదర్శి కొల్లూరు.బాలకృష్ణచౌదరి, ధర్మవరం.గణేష్‌కుమార్, విజనవల్లి.సుగుణకళాధర్, చెవుల. వంశీకృష్ణ, ప్రకాష్, సిద్ధకళాచారి, రమేష్, మన్నార్.స్వామి పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బార్ల కమిషన్లపై ప్రమాణానికి సిద్ధమా అనిల్



**నెల్లూరు అక్టోబర్ 13, ప్రభాతవార్త-వైద్యం** బార్ల యాజమానుల దగ్గర మాజీమంత్రి అనిల్ కోట్లాది రూపాయలను కమిషన్లు తీసుకున్న మాట ముమ్మాటికీ వాస్తవమని అనిల్ తాను కమిషన్లు తీసుకోలేదంటే అది అబద్ధమని ఏ గుడిలో అయినా ప్రమాణం చేసేందుకు సిద్ధమాని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి అనిల్ కమిషన్లు తీసుకున్నాడని తాను ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. గురువారం నగరంలోని తెలుగుదేశంపార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో మంచి నీళ్ళుకంటే మద్యం ఎక్కువగా దొరుకుతుందని ఆరోపించారు. బార్లు గంట సేపు ఎక్కువగా ఉంటే ఆ గంటకు కూడా కమిషన్ అనిల్‌కి చేరుతుందని వెల్లడించారు. వెళ్ళిపోయిన పాత బారు యజమానులకి కోటి రూపాయలు ఎందుకు ఇప్పించావో చెప్పాలని కోటంరెడ్డి డిమాండ్ చేశాడు. టెండర్లు విత్‌డ్రా చేసుకున్న వారికి రూ. 50 లక్షలు ఎందుకు ఇప్పించావని ప్రశ్నించాడు. పక్క జిల్లాల్లో ఒక్కో బారు వల్ల ప్రభుత్వానికి కోటి 50లక్షలు వరకు ఆదాయం వస్తే నగరంలో మాత్రం అనిల్ చేసిన అవినీతి వల్ల ప్రభుత్వానికి రూ.35కోట్లు గండి పడుతోందని పేర్కొన్నారు. బార్లకు అనుమతి లేకపోతే సింహపురి ఆసుపత్రి వద్ద నీ అనుచరుడు బారు ఎందుకు పెట్టాడని శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించాడు. నగరంలో ఉన్న ప్రతి బారు దగ్గర రూ.20 లక్షల నుండి రూ.30లక్షలు వసూలు చేసింది నిజం కాదాని ప్రశ్నించారు. అనిల్ అనుచరుడు పెట్టిన బారు వలన మద్యం తాగేందుకు వెళ్ళే అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. ఆయన ధనదాహానికి పేదలు కూలీ చేసుకుని బ్రతుకుతున్న ఎంతోమంది మద్యానికి బానిసలై సంపాదించిన డబ్బుతో అధిర ధరలైనా మద్యం తాగి కుటుంబాన్ని పోషించలేక అల్లాడిపోతున్నారని కోటంరెడ్డి మండిపడ్డారు. మంత్రి పదవి ఊడిన తర్వాత అనిల్‌కి మెదడు చెదిరిపోవడంతో ఆయన నోటికొచ్చినట్లు అబద్ధాలు మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుమహిళా అధ్యక్షురాలు ముప్పాళ్ళ.విజేతరెడ్డి, పిట్టి.సత్య నాగేశ్వ రరావు, కాకర్ల.తిరుమలనాయుడు, కువ్వారపు.బాలాజీ, కువ్వారపు.నాగేశ్వరరావు. ప్రశాంత్, పుట్ట.అజయ్,మామిడాల.మధు, ఉచ్చి.భువనేశ్వర్‌ప్రసాద్, ఆకుల.హనుమంతరావు, పసుపులేటి.మల్లిఖార్జున్, వినుకుల.సుధాకర్, దర్శి.హరికృష్ణ, అబ్దుల్‌మస్తాన్, శ్రీకృష్ణ, సుభాన్‌భాష తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌ని కలిసిన దినేష్‌రెడ్డి



**కోవూరు అకో ్టబర్ 13 ప్రభాతవార్త** కోవూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీకి పూర్తి స్థాయిలో పట్టువుందని దా నిని తిరిగి నిలబెట్టి రానున్న ఎన్నికలలో విజయడంకా మ్రో గించాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నా రాలోకేష్ గురువారం తనను కలిసిన పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ప్రత్యే కంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతురా నున్న ఎన్నికలలో యువతను ప్రోత్స హించా లన్న ఉద్దేశంతో జాతీయ టిడిపి అద్యక్షులు చంద్రబాబునాయుడు 40శాతంటికెట్లును యువతకు ఇవ్వాలని సూచనలు ఇచ్చార ని అన్నారు.దానిని వమ్ము చేయకుండాతండ్రి సహకారంతో విజయం సాధించాలని ఈ సందర్భంగా ఆకాంక్షిం చారు. అంతకు ముందు లోకేష్‌ని దినేష్‌రెడ్డి నిశాలువాకపి ్ప సన్మానించారు.

## ఆత్మహత్య చేసుకున్న దళిత కౌలురైతు కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



**అనంతసాగరం,అక్టోబర్13,ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలో ఎస్సీకాలనీకి చెందిన సిద్ధి నరసయ్య అనే కౌలు రైతు అప్పుల బాధలు తాళలేక ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. గురువారం సిపిఎం, టిడిపి నాయకులు ఆత్మహత్య చేసుకున్న దళిత కౌలు రైతు సిద్ధి నరసయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా సిద్ధి నరసయ్యను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలన్నారు. నరసయ్య కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం తహసిల్దార్ నర్సింహంతో కౌలురైతు సిద్ధి నరసయ్య విషయం చర్చించరు. ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సద్దా రవీంద్రారెడ్డి, టిడిపి జనరల్ సెక్రటరీ దావా పెంచలరావ్, మొగల్ యస్దాని, నారాయణ, ఉదయగిరి పెం చలయ్య, సిపిఎం నాయకులు గంటా లక్ష్మీపతి, మంగలి పుల్లయ్య, ఎస్.కె.అన్వర్‌బాష, ఉప్పలపాడు మస్తాన్, పెంచల నాయుడు , దళిత నాయకుడు డి.గంగయ్య తదితరులు పాల్గొన్నారు .

## ప్రతి విద్యార్థి పచ్చదనం పరిశుభ్రతకు పాటుపడాలి



**కావలి, అక్టోబరు 13 ప్రభాతవార్త** ప్రతి విద్యార్థి పచ్చదనం పరిశుభ్రతపై మనసు పెట్టాలని కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యానాయుడు తెలిపారు. కావలి జవహర్ భారతి కళాశాల గ్రంధాలయ ఆవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాలను తొలగించి పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని విద్యార్థులు కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు కూడా పాటుపడాలన్నారు. సేవా కార్యక్రమాల వైపు ప్రతి విద్యార్థి పయనించాలన్నారు. కళాశాల ఆవరణలో ప్రతి విద్యార్థి ఒక్కొక్క మొక్కను నాటి డిగ్రీ చదివే ఈ మూడు సంవత్సరాలలో వాటిని సంరక్షించి పర్యావరణానికి పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్‌రావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి, అధ్యాపకులు నాగేశ్వరరావు, డాక్టర్ రమణారెడ్డి, డాక్టర్ వెంకట్రావు, కె.బ్రహ్మానందం, టి.నారాయణ, హరికృష్ణ, విఎస్‌యు పిజి సెంటర్ లైబ్రేరియన్ పాపయ్య, ఎస్.కె.ఆయూబ్ అహ్మద్‌లు పాల్గొన్నారు.

## హైస్కూలులో వాటర్ ప్లాంట్ ప్రారంభం



**మనుబోలు, అక్టోబరు 13 ప్రభాతవార్త** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం సర్పంచ్ కంచి పద్మమ్మ వాటర్ ప్లాంట్‌ని ప్రారంభించారు. పాఠశాలలో నిరుపయోగంగా వున్న వాటర్‌ప్లాంట్‌ను కోఆప్షన్ సభ్యులు అనమాల ప్రభాకర్‌రెడ్డి పది వేలు ఖర్చు చేసి మరమ్మతులు చేయించారు. ప్రస్తుతం పాఠశాల విద్యార్థులు పంచాయతీ కొళాయి నీళ్ల తాగుతుండగా మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడంతో చక్కటి నీటి వసతి లభించింది. నాడు-నేడులో బాలుర హైస్కూలును సుందరంగా తీర్చిదిద్దామని కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులకు మినరల్ వాటర్ ఇవ్వాలనే లక్ష్యంతో ఈ ప్లాంట్‌ని సిద్ధం చేశామని తెలిపారు. వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డిలు ప్లాంట్ కొళాయి తిప్పి ప్రారంభించారు. స్కూలు కమిటీ చైర్మన్ సునీత, వైసిపి నాయకుడు చిట్టమూరు అజయ్‌కుమార్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్, గిరి, కాంతారావు పాల్గొన్నారు.

## బాధితునికి జనసేన నగరఅధ్యక్షుడు సుజయ్‌బాబు వితరణ



**నెల్లూరు,అక్టోబరు13 ప్రభాతవార్త-విద్య** మెదడువాపు వ్యాధితో బాధపడుతున్న నగరంలోని 2వ డివిజన్ జనత్‌హుస్సేన్ నగర్‌కు చెందిన ఎస్‌కె.నజీర్ కుమారుడు ఎస్‌కె.జుబేర్‌కి వైద్యఖర్చుల నిమిత్తం జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు రూ.10వేల నగదును వితరణ చేశారు. గురువారం బాధితుని ఇంటికి వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించి బాబు ఆరోగ్య పరిస్థితిని వారి కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మెదడువాపు వ్యాధితో బాధపడుతున్న బాలుని వ్యథను తమ స్థానిక నాయకులు శేఖర్, హుస్సేన్‌లుతమ దృష్టికి తీసుకురావటం జరిగిందన్నారు.బాధితునికి తమ వంతు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో రూ. 10 వేలను అందించం జరిగిందన్నారు. అర్హత కలిగిన వారికి సాయం చేసేలా చేసిన తమ స్థానిక నాయకులను ఆయన అభినందించారు. అలాగే తమకున్న పరిచయాలను వినియోగించి ఎన్ఆర్ఐసభ్యులతో మాట్లాడటం జరిగిందని, తరుపరి వైద్యఖర్చులకోసం ఎన్ఆర్ఐ ట్రస్టు ద్వారా రూ. 5 లక్షల సాయం అందేలా చర్యలు చేపడుతునా ్నమన్నారు. జుబేర్ త్వరగా కోలుకుని సాధారణ స్ి ్థతికి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలు ధరించి పంచాయితీరాజ్ ఇంజనీర్ల నిరసన



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 13 ప్రభాతవార్త** న్యాయమైన డిమాండ్ల సాధనకై ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంఘ సంయుక్త కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా పంచాయితీరాజ్ ఇంజనీర్లు బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావడంతోపాటు బోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నెల్లూరులోని పంచాయితీరాజ్ ఎస్ఈ కార్యాలయంలో, పాత జిల్లాపరిషత్ కార్యాలయ ఆవరణంలోని పిఆర్ఐ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో నిరసన కార్యక్రమాలలో పాల్గొన్న జిల్లా పంచాయితీరాజ్ ఇంజనీర్ల సంయుక్త కార్యాచరణ కమిటీ ప్రతినిధులు జేఏసీ సెక్రటరీ జనరల్ మున్వర్, వైస్‌చైర్మన్ బాబూరావు, జేఏసీ నాయకులు జీసీవెంకయ్య, ఎస్‌కెరఫీలు ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు దశలవారీగా ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 13 నుండి 15 వరకు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరుకావడం జరుగుతుందని.. 17 నుండి 19వ తేదీ వరకు బోజన విరామ సమయంలో ఎస్ఈ, ఈఈ, డివిజన్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టడం, 20వ తేదీ విజయవాడలోని పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ చీఫ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం, 24వ తేదీ నుండి సహాయ నిరాకరణ చేయడం జరుగుతుందన్నారు. 1.10.208-31.05.19 మధ్యకాలంలో జరిగిన ఉపాధిహామీ పథకం పనులు, ఎస్‌డీఎఫ్ పనులకు సంబందించి పంచాయితీరాజ్ ఇంజనీర్లపై ఎటువంటి క్రమశిక్షణా చర్యలు తీసుకోకూడదని, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల (రైతుభరోసాకేంద్రాలు, సచివాలయాలు, డిజిటల్ లైబ్రరీలు) నిర్మాణాలకు సకాలంలో సిమెంట్, స్టీల్ తదితరాలు సరఫరా కాకపోవడం, చేసిన పనులకు బిల్లులు ఇవ్వకపోవడం కారణంగా నిర్దేశించిన గడువులో ఆయా భవనాల నిర్మాణం పూర్తికానందుకు పంచా యితీరాజ్ ఇంజనీర్లకు బాధ్యులను చేయవద్దని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే ఎటువంటి విచారణ, తగిన కారణాలు లేకుండా పంచాయితీరాజ్ ఇంజనీర్లపై చర్యలు తీసుకోవద్దని...ఖాళీగా వున్న ఏఈ-ఏఈఈ పోస్టులను తక్షణమే భర్తీచేయాలని...ప్రభుత్వ పనులకు సరఫరా చేస్తున్న సిమెంట్ నిల్వచేసుకొనే గోడవున్లు లేనందున ఆ పద్దతిని రద్దుచేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇక శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు, డేటా ఎంట్రీఆపరేటర్లకు, సాంకేతిక సహాయకులకు ప్రతినెలా సక్రమంగా వేతనాలు చెల్లించాలని..డీఈఈలకు ఆరు నెలలుగా చెల్లించాల్సిన వాహనాల అద్దెలను చెల్లిం చాలని..ఏఈ-ఏఈఈలకు ఏడాదిగా చెల్లించాల్సిన ఫిక్స్‌డ్ టీఏను చెల్లించాలని..కొత్తగా ఏర్పాటైన జిల్లాలకు ఎస్ఈ, ఈఈ పోస్టులను మంజూరు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు.

## పట్టభద్రులు,ఉపాధ్యాయ ఓటు నమోదుకు హెల్ప్ డెస్క్

వెంకటాచలం అక్టోబర్ 13 ప్రభాతవార్త ప్రకాశం,చిత్తూరు,నెల్లూరు జిల్లాలు పట్టభద్రులు,ఉపాధ్యాయల ఓటర్ల నమోదు కోరకు హెల్స్ డెస్క్‌ను ఏర్పాటు చేయటం జరిగిందని వెంకటాచలం ఎన్నికల అదికారి విజయకూమర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం, మనుబోలు,పోదలకూరు,ముత్తుకూరు,టిపి గూడూరు మండలాల్లో పట్టభద్రుల,ఉపాధ్యాల ఓటుకు సంబదించి తహశీల్దార్ కార్యలయంలో,ఎంపీడివో కార్యలయంలో,విద్యాశాఖ కార్యలయంలో నమోదుకు హెల్ప్‌డిస్కెను ఏర్పాటు చేశామన్నారు.ఫారం 18,పారం 19,తీసుకోని పూర్తి చేసిన దరాఖస్తులను కార్యలయాలో అందజేయలన్నారు.అన్‌లైన్‌లో కూడ నమోదు చేసుకోవచ్చునన్నారు.2019 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పాస్ అయి 3 సంవత్సరాలు పూర్తి అయి ఉండాలి.డిగ్రీ సర్టిపికెట్,జెరాక్స్ కాఫీ జత చేసి గజిటెడ్ ఆఫీసర్ చేత హాసి స్టేషన్ చేయించాలన్నారు.ఆదార్‌కార్డు,రేషన్‌కార్డు, అందజేయలన్నారు.ఓటుకు ఆఖరి తేది 7 11,2022 అందజేయలన్నారు.

## రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్న సియం జగన్



**కావలి రూరల్, అక్టోబరు 11 ప్రభాతవార్త** రైతుల సంక్షేమం, వారి అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతూ వారికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం తాళ్ళపాళెం పంచాయతీ రామచంద్రపురం గ్రామంలో గురువారం ఆంధ్రప్రదేశ్ ఉద్యాన శాఖ, సూక్ష్మ నీటి పారుదల పథకం నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో రైతన్నలకు డ్రిప్ పరికరాలను ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ఎక్కడ కూడా ఆగకుండా అమలు చేస్తున్నారన్నారు. రైతులు పంటలు పండించేటప్పుడు నీరు ఎక్కువ అయినా తక్కువ అయినా ఇబ్బంది అని ఈ పథకం ద్వారా నీటిని డ్రిప్ ఇరిగేషన్‌తో ఆదా చేసి అత్యధిక దిగుబడిని సాధించే విధంగా వుండేందుకు దీనికి సంబంధించి మౌలిక సదుపాయలు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర మొత్తం 1400 కోట్ల రూపాయాలను ఈ పథకానికి కేటాయించడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి కావలి మండలంలో 14 మంది రైతులకు ఈ పరికరాలను సబ్సిడీకి అందజేయడం జరిగిందన్నారు. రైతులు ఈ పథకం ద్వారా ప్రతి పంటను పండించుకునేందుకు అవకాశం వుంటుందన్నారు. ఈ సదవకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలన్నారు. గతంలో వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా వున్న కాలంలో నీరు సమృద్ధిగా వుండి రైతులు పంటలు పండించుకునే వారన్నారు. ఇప్పుడు ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఒక్క ఎకరా కూడా ఎండనీయకుండా అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఆదరించాలన్నారు. గతంలో ఈ గ్రామంలో నీటి సమస్య వుందని చెప్పారని త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు. అలాగే రోడ్లు కూడా సాంక్షన్ చేయడం జరిగిందని త్వరలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆలూరి కొండమ్మ, జెడ్పీటీసీ జంపాని రాఘవులు, గౌడ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, వైసిపి జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, ఎంపిటిసి అరగల కవిత, వైసిపి నాయకులు సన్నిబోయిన ప్రసాద్, ఉద్యానవన, సూక్ష్మ నీటిపారుదల శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## రూ.10కోట్లతో బుజబుజనెల్లూరులో మురుగు కాలువల నిర్మాణం



**నెల్లూరురూరల్, అక్టోబరు13 ప్రభాతవార్త** రూరల్ పరిధిలోని బుజబుజనెల్లూరులో రూ.10కోట్లతో మురుగు కాలువల నిర్మాణం చేపట్టి పూర్తిచేస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు రూరల్ పరిధిలో రెండవ విడత గడపగడపకూ – మనప్రభుత్వం కార్యక్రమం 25వడివిజన్‌లో ముగింపు సందర్భంగా తల్పగిరికాలని నర్సింగ్ స్కూల్ ఆడిటోరియంలో గురువారం నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొలిదశలో మురుగు కాలువల నిర్మాణానికి కోటి రూపాయాలు మంజూరు చేయించామన్నారు. ఈమేరకు టెండర్లు పూర్తిచేసి పనులు ప్రారంభిస్తామని హామి ఇచ్చారు. ఎమ్మెల్యే కాకముందు తన పాదయాత్ర బుజబుజనెల్లూరు నుండే ప్రారంభించానని గుర్తుచేశారు. స్థానికంగా తనకు లభించిన ఆదరాభిమానాలు మరువలేనివని, ప్రతిఒక్కరి రుణం తీర్చుకుంటానని భరోసా ఇచ్చారు. కార్యకర్తల అభీష్టం మేరకే నాయకత్వ బాధ్యతలు అప్పగించామన్న ఆయన ఎటువంటి సిఫార్సులు అవసరం లేకుండా తనను కలసి సమస్యల్ని పరిష్కరించుకోవాలని సూచించారు. పార్టీ పరంగా పనిచేయాలనుకున్న వారు సైతం తనను సంప్రదించాలన్నారు. రూరల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని అన్నారు. రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామి ఇచ్చారు. స్థానిక యువతకు క్రీడాసామాగ్రి పంపిణీ చేశారు. స్థానిక డివిజన్ ఇన్‌చార్జ్ బద్దెపూడి నరసింహగిరి, నాయకులు నరేష్, శేషు, రాము, హరినాయుడు తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యాపారులకు వైకాపా అండ



**నెల్లూరురూరల్, ఆగష్టు13 ప్రభాతవార్త** నగరంలోని వ్యాపారులకు అధికార వైయసాఆర్సీపి అండగా ఉంటుందని మాజీమంత్రి, సిటి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ తెలిపారు. గురువారం నగరంలోని 6వ డివిజన్‌లో స్టోన్‌హౌస్‌పేటలో ఆయన పర్యటించారు. స్థానిక పప్పులవీధిలో లో రూ.35లక్షల అంచనాలతో నిర్మించనున్న సిసిరోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగర అభజవృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శి సన్నపురెడ్డి పెంచల్‌రెడ్డి, కార్పోరేటర్లు మస్తానమ్మ, కామాక్షిదేవి, మాల్యాద్రి తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి



**నెల్లూరురూరల్, అక్టోబరు13 ప్రభాతవార్త** నెల్లూరురూరల్ మండలం నరసింహాకొండపై వేంచేసి ఉన్న ఆదిలక్ష్మీదేవి సమేత శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నామని ఆలయ చైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ముఖ్యకార్యనిర్వహణాధికారి గిరిక్రిష్ణ తెలిపారు. గురువారం నరసింహ కొండ రహదారి మార్గంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికలో భాగంగా ఈకార్యక్రమాన్ని చేపట్టామన్నారు. భక్తులకు అన్ని మౌళిక సదుపాయాలు చేకూర్చేందుకు ప్రణాళికాబద్దంగా కృషి చేస్తున్నామన్నారు. ధర్మకర్తలు, అర్చకస్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేర్నాటిని సన్మానించిన సంగం జడ్‌పిటిసి



**సంగం అక్టోబర్ 13 ప్రభాతవార్త** ఎమ్మెల్సీ అభ్యర్ది పేర్నాటి శ్యాం ప్రసాద్‌రెడ్డిని సంగం మండలం జడ్‌పిటిసి రావుల లక్ష్మీ సన్మానిం చారు. ఆత్మకూరు శ్రీదర్‌గార్డెన్స్ జరిగిన కార్యక్రమంలో కలిసి ఆయనకు శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించారు. వైసిపి నాయకులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి కూడా పేర్నాటి శ్యాం ప్రసాద్‌రెడ్డిని శాలువా కప్పి

## సంక్షేమ ఫలాలతో ఆర్ధికాభివృద్ధి



**ఆత్మకూరు, అక్టోబర్13, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి నవరత్నాలు లాంటి సంక్షేమ పథకాలతో పేదల్లో ఆర్థికాభివృద్ధి పెంపొందుతుందని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణం లోని వెంకట్రావుపల్లి సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని వైసిపి నాయకులు , కార్యకర్తలు, అభిమానులు , ప్రజా ప్రతినిధులు పూలమాలలతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యా ర్థులను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అమ్మఒడి , జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యాకానుకలు సరఫరాపై ఆరా తీశారు. విద్యార్థులతో మన ముఖ్యమంత్రి ఎవరని ప్రశ్నించగా వెంటనే జగన్ అంటూ వారు హర్షధ్వానాలతో చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు పాఠ్యాంశ బోధనపై ఉపాధ్యాయులతో ఆరా తీశారు. బోధనా పద్ధతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సాంకేతిక విద్యగురించి నాడునేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి తదితర అంశాలను చర్చించారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ ఫలాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు సమస్యలను ఎమ్మెల్యే మేకపాటికి ప్రజలు వివరించారు. నిర్ణీత గడువులో సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## చంద్రబాబు డైరెక్షన్‌లో నకిలీ రైతుల పాదయాత్ర



**కొడవలూరు అక్టోబర్ 13 ప్రభాతవార్త:** చంద్రబాబు డైరెక్షన్‌లో నకిలీ రైతుల పాదయాత్ర చేస్తున్నారు అని, వాళ్ళు రైతులు కాదు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదేశాలు మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పథకాలను అందజేయడమే లక్ష్యంగా కోవూరు నియోజకవర్గంలో చేపట్టిన " గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంను కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి కొడవలూరు మండలం, పెయ్యలపాలెం గ్రామ పంచాయితి మరియు తలమంచి గ్రామ పంచాయితీ పరిధిలో ఈతతోపు, తుమ్మలవారితోపు, గుంటకట్ట గ్రామాల నందు గురువారం స్థానిక మండల నాయకులు, కార్యకర్తతో మరియు మండల అధికారులతో కలసి ప్రతి ఇంటింటకు వెళ్లి, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వారి కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలను, లబ్ధి వివరాల కరపత్రాలు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మీడియాతో అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల కొరకు 1లక్ష 75 కోట్ల రూపాయలను పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రజలకు అందించడం జరిగిందని తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో ఈ కార్యక్రమం 35వ రోజుకు చేరుకుందని, అయితే 34వ రోజులకు గాను 19,114 ఇల్లను తిరిగామని, ఇది ఒక మంచి కార్యక్రమముగా జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు అని తెలిపారు. ముఖ్యమంత్రిగా అధికారంలో వచ్చిన తరవాత జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలు బాగుండాలి అనే ఉదేశంతోనే మూడు రాజధానులు అనే ప్రతిపాదన తీసుకొచ్చారు అని పేర్కొన్నారు. చంద్రబాబు డైరెక్షన్‌లో నకిలీ రైతుల పాదయాత్ర చేస్తున్నారు అని! వాళ్ళు రైతులు కాదు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు అనివెల్లడించారు. అమరావతిలో రాజధాని పెట్టక ముందే చంద్రబాబు తన బృందం చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి భూములు కొనుగోలు చేశారు అని కాబట్టి అమరావతిలో రాజధాని ఉండాలని డిమాండ్ చేస్తున్నారు అని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రం మహిళలు చాలా హుందాగా, గౌరవంగా, సాంప్రదాయ పద్ధతిలో ఉంటారని అయితే రైతుల పాదయాత్రలో పార్టీ సమావేశాలలో మహిళలు తొడలు కొట్టి మహిళాలోకాన్ని కించపరుస్తున్నారు అని అవేదన వ్యక్తం చేశారు. ఈ రాజధానులు అంశం కోర్టులో ఉంది అని, కోర్టులో తీర్పు రాగానే ఏది ఏమైనా మూడు రాజధానుల ప్రతిపాదనను ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో డీసి ఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, ఎంపిపి గాలిజ్యోతి, సరోజనమ్మ, గండవరం సొసైటీ అధ్యక్షలు నాకనాగ శ్రీనివాసులురెడ్డి, పెయ్యలపాలెం సర్పంచ్ పెనాక అనుష , పెనాక సు భాష్ రెడ్డి, సుందల గుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ సర్పంచ్ పెయ్యల రమణయ్య, ఎంపిడీఓ సుబ్రహ్మ ణ్యం, ఎస్సై సుబ్బారావు, ఎఎస్సై ప్రసాద్, ఇఒపిఆర్‌డి నాగరాజు, ఇరిగేషన్ ఎఇ పార్ధసారధి, విధ్యుత్ శాఖ ఎఇ రాములు, హౌసింగ్ ఎఇ రమేష్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎఇ. రమేష్, ఎంఇఒ వసంతకుమారి, ఐసిడి సిఎస్ ఎపిఎమ్ రుక్మిణి, స్థానిక మండల వైసిపి నాయకులు కరిముల్ల, ఇసనాక సునీల్‌రెడ్డి, మల్లికారున్, తిరపతి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## డిఎం కార్యాలయం వద్ద డివైఎఫ్ఐ నిరసన



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 13 ప్రభాతవార్త** భారీస్థాయిలో నిధుల దుర్వినియోగం జరిగిన జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయం వద్ద భారత ప్రజాంతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) నెల్లూరురూరల్ కమిటీ ప్రతినిధులు గురువారం ఆందోళనా కార్యక్రమం నిర్వహించారు. పౌరసరఫరాలసంస్థ జిల్లా మేనేజర్ కార్యాలయం వేదికగా జరిగిన నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలని..నిధుల దుర్వినియోగంలో ప్రధాన పాత్రదారి అయిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి విధులలో చేరిన 2007 నుండి ఆడిట్ జరిపించాలని...హమాలీలకు, రైతులకు చెల్లించాల్సి నబకాయిలను తక్షణమే చెల్లించాలని డివైఎఫ్ఐ ప్రతినిధులు ఈ సందర్భంగా డిమాండ్‌చేశారు. ఈ మేరకు వారు కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.

## నున్నాకు శ్రద్ధాంజలి ఘటించిన డాక్టర్ నాయుడు



**కావలి, అక్టోబరు 13 ప్రభాతవార్త** మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నున్నా వెంకట్రావు చిత్రపటానికి పూలమాల వేసి కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు శ్రద్దాంజలి ఘటించారు. కావలి క్రిస్టియన్‌పేటలోని నున్నా నివాసం వద్ద గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, లోక్‌సత్తా నేత మాలకొండారెడ్డి, నిమ్మలపల్లి శీనయ్య, కృష్ణారెడ్డి, పద్మావతి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన

**పొదలకూరు అక్టోబర్ 13 ప్రభాతవార్త** నిషేదిత మత్తు పదార్దాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని రాపూరు సెబ్ సిఐ శ్రీనివాసులు సూచించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్ధులకు మాదక ద్రవ్యాల నిరోధం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాపూరు సెబ్ ఇన్‌చార్జి సిఐ శ్రీనివాసులు మాట్లాడుతు మాదక ద్రవ్యాల మత్తులో జీవితాలు పాడు చేసుకోవద్దని హె చ్చరించా రు. మత్తులో నేరాలు చేసి సమాజంలో నేరస్తులుగా మారవద్దని అన్నారు. డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా చట్టప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చట్టప్రకారం హెరాయి న్, కొకైన్, గంజాయి, నాటుసారా, లాంటి మత్తు పదార్దాలు వాడడంతో మనిషి మెదడుపై మత్తు ప్రభావంతో ఆలోచనా శక్తి నశించి యువత నేరాలు బాట పడుతున్నారని ఆయన స్పష్టం చేశారు. విద్యార్దులు ఇటువంటి వాటి జోలికి వెళ్లి జీవితాలు నాశినం చేసుకోవద్దని అన్నారు. చదువుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. పొదలకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాసులురెడ్డి, సెబ్ సిబ్బంది, అధ్యాపక, అద్యాపకేతర సిబ్బంది, విద్యార్దిని ,విద్యార్దులు పాల్గొన్నారు.

## మోకాలి కీలు మార్పిడిలో రోబోటిక్ సర్జరీ ఉత్తమం




**నెల్లూరు అక్టోబర్ 13, ప్రభాతవార్త–వైద్యం** మోకాలి కీలు మార్పిడి శస్త్రచికిత్సలో రోబోటిక్ శస్త్రచికత్స ఎంతో మంచిదని అపోలో ఆసుపత్రి జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ మదన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని చిల్డ్రన్స్‌పార్కు సమీపంలో ఉన్న అపోలో వైద్యశాలలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మదన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్‌మెంట్ కోసం ప్రత్యేక కేంద్రాన్ని ప్రారంభించినన 10నెలల కాలం గడిచిందన్నారు. ఈ 10 నెలల్లో తమ వైద్య బృందం 370 రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిందని వెల్లడించారు. ఇది అపోలో చరిత్రలో ఒక మైలురాయన్నారు. జనవరి 2022 నుంచి అత్యాధునిక మినిమిల్లీ ఇన్వాసిస్ రోబోటిక్ సర్జికల్ టెక్నిక్స్, టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. ఆస్థియో ఆర్థరైటిస్ ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో తుంటి మార్పిడి శస్త్రచికిత్సలను రోబోటిక్ సర్జరీ ఓ విప్లవాత్మక మార్పన్నారు. ఈ సర్జరీ చేయించుకున్నవారు తక్కువ నొప్పి, గాయం త్వరగా మానిపోవడం, వేగంగా కోలుకోవడం వంటి మెరుగైన ఫలితాలు పొందుతున్నారని వెల్లడించారు. అపోలో ఆసుపత్రుల గ్రూప్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్‌పర్సన్ ప్రీతారెడ్డి మాట్లాడుతూ అపోలో ఆత్యాధునిక వైద్య సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. 10నెలల్లో 370 రోబోటిక్ సర్జరీలు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ ఆసుపత్రి డిఎమ్ఎస్ డాక్టర్ వెంకటాచలం, డాక్టర్ కునాల్‌పటేల్, అరుణ్‌కన్నన్, విజయ్‌రెడ్డి, గోపాలకృష్ణ, విజయ్‌కిషోర్‌రెడ్డి, మీనాక్షినవనీత పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు వేధిస్తున్నారంటూ వేడుకోలు



**చేజర్ల, అక్టోబర్13, ప్రభాతవార్త:** చేజర్ల మండలం పుల్లనీళ్ళపల్లిలో ఎంతోకాలంగా తాము సాగుచేసుకుంటున్న పొలాలు మీవి కావంటూ ఇరిగేషన్ అధికారులు వేధిస్తున్నారంటూ గురువారం ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డికి గ్రామస్తులు విన్నవించారు. పుల్లనీళ్ళపల్లికి చెందిన 60కుటుంబాల వారికి ఒక్కొక్కరికి 2ఎకరాల వంతున ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందని ఆ పొలంలో తాము పంటను సాగుచేసుకుంటుండగా ఇరిగేషన్ అధికారులు ఈ పొలాలు మీవికావని మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తొలగిస్తామని చెబుతున్నారంటూ వారు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి వద్ద వాపోయారు. తమకు జీవనాధారమైన ఈపొలాలు లేకుంటే మనుగడ కష్టమన్నారు. స్పందించి తమ పొలాలను తామే సాగుచేసుకునేలా చూడాలని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు .

## జ్యోతిష్యంలో బంగారుపతకం సాధించిన నెల్లూరీయుడు



**నెల్లూరు అక్టోబర్ 13 ప్రభాతవార్త–విద్య** నగరానికి చెందిన తాతా భాస్కరయ్య జ్యోతీష్య శాస్త్రంలో పిహెచ్‌డి చేసి బంగారు పతకాని అందుకున్నారు. జ్యోతీష్యం కోసం రాజస్దాన్ యూనివర్శిటీలో విద్యనభ్యసించిన భాస్కరయ్యను గురువారం ఆయన సన్నిహితులు ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతీష్యశాస్త్రంపై మక్కువతో తాను రాజస్దాన్ యూనివర్శిటీలో విద్యనభ్యసించడం జరిగిందన్నారు. జ్యోతీష్య రంగంలోని పలు విభాగాలలో తాను అధ్యయనం చేశానని అందుకు తనకు బంగారుపతకం రావడం ఆనందంగా ఉందన్నారు.

## పొంచిఉంది పెద్దప్రమాదం ..ఆదుమరిస్తే పెను ప్రమాదం



**కలిగిరి, అక్టోబర్13, ప్రభాతవార్త;** కలిగిరి కొండాపురం రోడ్డుమలుపులో గత ఆరునెల్లక్రితం రోడ్డుకు మద్యలో పెద్ద రద్రం పడింది. దీనితో రెండుమండలాల ప్రజలురాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈవిషయం అనేకమంది అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారికి చీమకుట్టినట్టుగా కనపడడంలేదు. దీనితో ఇటీవలకాలంలో తరచుగా వర్షాలు పడడం వాహనాల రద్దీతో రోడ్డుపై పడిన రంధ్రం మరింతదూరం పెరిగింది. తీనితో నాలుగుచక్రాల వాహనాలు తిరగడమేగగనంగా మారింది. రెండుమండలాల ప్రజలు వందల్లో వాహనాలు ప్రతిరోజూ తిరుగుతున్నా ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని వాహన దారులు భయాందోళన చెందుతున్నారు. పగటి వేళల్లో ఇంత ప్రమాదంగా ఉంటే ఇక రాత్రివేళల్లో వచ్చిపోయే వాహనాలు అనేకం. ఎవరైనా కొత్తవారు ఈదారిలో వాహనాలువస్తే ఇక్కడ తెలియక పోరపాటుగా అటు వెళ్లే అనుకుంటేనే ఆవిషయం భయాన్ని గొలుపుతుంది. రోడ్డుమలుపులో పక్కకుపోతే తూములు ఎదురుగాపోతే గోతులు కళ్లముందే ప్రమాదం పొంచి ఉంది ఉన్నతాదికారులైనా స్పందించి తాత్కాలిక మరమ్మత్తులైనా చేసి ఎలాంటి ప్రమాదం జరకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉప్పలపాడులో పారిశుధ్యచర్యలు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 13, ప్రభా తవార్త** మండలంలోని మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో సర్పంచ్ వింజం వెంక టేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం పలు గ్రామాభివృద్ధి చర్యలు చేపట్టారు. ప్రధానంగా తాగునీ టిపైపులైన్‌లు, వాట ర్ట్యాంక్‌లు శుభ్రపరిచారు. విద్యుత్ లైన్‌లకు మరమ్మత్తులు చేశా రు. ప్రధానకూ డళ్ల లోని విద్యుత్ స్దంబాలకు బల్బులు వేయిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ వింజం మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. కార్యదర్శి వెంకటేశ్వర్లు ఉత్సాహంగా పనిచేస్తుండడాన్ని పలువురు ప్రశంసించారు.